క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణపై కళాప్రదర్శన

భీమవరం: మట్టి వినాయకుని విశిష్టత, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ భద్రతపై వి.సత్యకృష్ణ కళాజాత బృందం ఆధ్వర్యంలో సోమవారం కళాప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని పలుప్రాంతాల్లో పాటలు, మాటలతో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను, చవితి ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వినాయక ప్రతిమలు వినియోగం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని వివరించారు.

ఉప్పుటేరు పరిశీలన

కాళ్ల: భారీ వర్షాల కారణంగా ఉప్పుటేరులో నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ నాగార్జున చెప్పారు. ఉప్పుటేరులో ప్రవాహాన్ని నాగార్జున సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీ ఆదేశాల మేరకు ఏలూరుపాడు నుంచి కమతవాని గూడెం వరకు ఉప్పుటేరులో నీటి ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క ఆటంకంగా ఉన్నాయా లేదా పరిశీలించినట్లు తెలిపారు.

పేదల ఇళ్లు కూల్చడమే ధ్యేయమా? : సీపీఎం

ఆకివీడు: ఏళ్లతరబడి గుడిసెల్లో జీవిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేస్తుండటం దారుణమని సీపీఎం జిల్లా నాయకులు బి.బలరామ్, జేఎన్వీ గోపాలన్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని అయిభీమవరం రోడ్డులో మూలలంక బోదెను ఆనుకుని ఉన్న పేదల ఇళ్లు తొలగిస్తామని అధికారులు ప్రకటించడంతో భయాందోళనతో వారు తమను ఆశ్రయించారన్నారు. సోమువారం ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా పేదల ఇళ్లకు కరెంట్, పైపులు, రోడ్డు వేశారని, ఇంటి పన్ను వసూలుచేస్తున్నారని, అయినప్పటికీ వారికి నివేశన స్థలం ఇవ్వకుండా ఇళ్లు కూల్చడం దారుణమన్నారు. సుమారు 60 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్ళ నిర్మాణానికి రూ.4 లక్షలు సహాయం ఇచ్చి, ఏడాది తరువాత ఇళ్లు తొలగించాలని కోరారు. నాయకులు కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, బీ.వర్మ, సూరిబాబు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

వీరవాసరం: భారీ వర్షాలకు నాలుగైదు రోజులుగా వరిచేలు నీట మునిగిపోయి ఆందోళనలో ఉన్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు. సీపీఎం బృందం మండలంలో వీరవాసరం, మెంటేపూడి, బాలేపల్లి, నందమూరి గురువు, మత్స్యపురిపాలెం, పెర్కిపాలెం గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలను సోమవారం పరిశీలించింది. నరసింహమూర్తి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల అలసత్వం వల్ల పంట కాలువలు, డ్రెయిన్లకు మరమ్మతులు చెయ్యకపోవడం వల్ల పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయన్నారు. కొన్ని వరిచేలు కుళ్లిపోయి దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని, వారిని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. యళ్ల బండి నారాయణమూర్తి గొట్టుముక్కల శ్యాంబాబు పాల్గొన్నారు.

వరదల్లో చిక్కుకున్న కార్మికులను ఆదుకోవాలి

భీమవరం: వరదల్లో చిక్కుకున్న వేములపాడు ఎంఎల్ఎస్ పాయింటులోని 16 మంది గోడౌన్ కార్మికులను ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌డబ్ల్యూసి గోడౌన్ల వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. గోడౌన్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.ఉదయభాస్కరరావు మాట్లాడుతూ రెండు రోజులుగా వరదల్లో కార్మికులు చిక్కుకు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

- నినదించిన వైఎస్సార్ సీపీ నేతలు, ప్రజలు
- వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
- గ్రామాల్లో ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు


నవుడూరులో మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్


పెదఅమిరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పీవీఎల్ నర్సింహరాజు, పాతపాటి శ్రీనివాసరాజు


భీమవరం పెదపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


యనమదుర్రులో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామ్మూర్తి, విజయరామ్


సిద్ధాపురంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న భూపతిరాజు బుజ్జిరాజు, సర్పంచ్ చిట్టిబాబు

భీమవరం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమవరంలో వైఎస్సార్ సీపీ నాయకుడు గుంటి ప్రభు ఆధ్వర్యంలో పెదపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పుచ్చకాయల నాని, నీలాపు సంపత్, చిలికిచర్ల అశోక్, జల్లా మణి, కొయ్య సాయి పాల్గొన్నారు. 21వ వార్డులో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పాలపర్తి జోనా, జంగం మాణిక్యాలరావు, గొల్ల రాజ్‌కుమార్, మరపట్ల మునియ్య, ఆలమూరి బాబ్జి, టి.సుభాకర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గునుపూడిలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంకెం సీతారామ్ పూలమాలవేసి నివాళులర్పించారు. మద్దాల సాయికుమార్, బోణం రవికుమార్, ఏవీ రామరాజు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి నిరంతరం కృషి

వీరవాసరం: మహానేత వైఎస్సార్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్ కోరారు. వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం నౌడూరు జంక్షన్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవురు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని కీర్తించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు ప్రయత్నం చేసిన మహానేత వైఎస్సార్ అని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం గుండెల్లో కొలువైన దైవం

ఆకివీడు: జనం గుండెల్లో కొలువైన దైవం మీరు.. మా హృదయాల్లో గూడు కట్టుకున్న మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం.. మా నుంచి దూరమై 14 ఏళ్లు గడిచినా మీ పాలనను మరువలేకున్నాం.. ఎన్నటికీ, ఎప్పటికీ మరిచిపోము అంటూ పలువురు నాయకులు మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ వర్ధంతిని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆకివీడులోని వైఎస్సార్ సెంటర్, ముస్లిం వీధి, పెదపేట, చినకాపవరం, సిద్ధాపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సిద్ధాపురంలో వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు భూపతిరాజు బుజ్జిరాజు ఆధ్వర్యంలో 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు అంబటి రమేష్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, మెప్మా మాజీ అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి, కేశిరెడ్డి మురళీ, షేక్ హుస్సేన్, కౌన్సిలర్లు గేదల అప్పారావు, నిమ్మల నాగు, దొడి జగదీష్, మన్నే లలితాదేవి, ఎండీ. జక్కీ, ఎండీ ఆలీ, నాయకులు ఎస్కే ఆరీఫ్, కోటేశ్వరరావుబాబు, మన్నే పోతరాజు, కొట్టు మాణిక్యాలరావు, ఆంజనేయులు, కటికతల సువర్ణరాజు, సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, జంపన సత్యానారాయణరాజు, తోట శివాజీ, ఇందుకూరి నారాయణరాజు, కిళ్లి రామకృష్ణ నివాళులర్పించారు.

మహానేతకు ఘన నివాళులు

పాలకోడేరు: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకురాలు జాలే సునీత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ పాలన స్వర్ణయుగమన్నారు. ఆరోగ్యశ్రీ, 108 ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్ నిలిచారని కొనియాడారు. నాయకులు దొడ్డా విసు, మద్దుల జగన్‌మోహన్ (మాళి) రావు, దొడ్డ రంగా, చేబోలు నాగేశ్వరరావు, వీరమల్లు అశోక్, చేబోలు సత్యనారాయణ, జాలే సుమంత్, చేబోలు గణ, రంజాల వెంకట్, యాడంగి ప్రభాకర్‌రావు, దాసరి చిరంజీవి పాల్గొన్నారు.

రాజశేఖరా.. నిన్ను మరువలేమయ్యా..

కాళ్ల: రాజశేఖరా... నిను మరవలేమయ్య అంటూ మహానేతను గుర్తు చేసుకుంటూ మండలంలో సోమవారం మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు చేశారు. పెద అమిరంలో నిర్వహించిన కార్యక్రమంలోడీసీసీబీ మాజీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాల అందించి మహానేత వైఎస్సార్ ఆదుకున్నారన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరవ చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుందన్నారు. 108, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రవేశపెట్టి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేసి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పెనుమత్స విశ్వనాథరాజు, సాగిరాజు హరివర్మ, జవ్వారి సత్యనారాయణ, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, కోన జోసెఫ్, ఆకివీడు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గంట ఆనందరావు, బిరుదు గడ్డ గంగాధర్, గుర్రం బెన్హర్, పెనుమత్స రంగరాజు, హరికృష్ణ, బాలాజీ, కొల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉమ్మడి రాష్ట్ర భాగ్యప్రదాత వైఎస్సార్

ఉండి: ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి అద్భుత పథకాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి భాగ్య ప్రదాతగా నిలిచారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గమహంకాళి అన్నారు. సోమవారం ఉండి పోలీస్‌స్టేషన్ పక్కన వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు ఆదేశాల మేరకు సోమవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఆంజనేయరాజు ఆధ్వర్యంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున అధ్యక్షతన నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్‌ల మాజీ డైరెక్టర్లు గులిపల్లి అచ్చారావు, కొరపాటి అనిత, బీసీ నియోజకవర్గ కన్వీనర్ రణస్తుల మహంకాళీ, జీ సుందర్‌కుమార్, వాసుపల్లి విజయ్‌కుమార్, గలావిల్లి ధనుంజయ తదితర నాయకులు మాట్లాడారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్రాన్ని తన నాయకత్వంలో అభివృద్ధి పథంలోకి నడిపించారని గుర్తు చేశారు. ఆయన బిడ్డగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రానికి అందించిన సంక్షేమం ప్రతి ఇంటికీ వెలుగునిచ్చిందన్నారు. గుండా బత్తుల సుబ్బారావు, కమతం బెనర్జీ, రాయి సతీష్, నిమ్మల కేశవకుమార్, జంపా నాగేశ్వరరావు, బొడ్డు నాగన్న, చిట్టూరి ఆనందరావు, బూసి వాల్టర్‌లాల్, బందెల జార్జ్, అడబాల నాని, శేషాద్రి శ్రీను, వర్రే పైడియ్య, బాలం తులసీ, దానం విద్యాసాగర్, రాయి శ్రీనివాస్, బీ రామకృష్ణ,గెద్దం భాగ్యరాజు, ఆలమూరి కృష్ణ,మెట్ట అప్పారావు, సువ్వారి సత్యనారాయణ, బుచ్చియ్య పాల్గొన్నారు.

పేదల గుండెల్లో కొలువు


పెదగరువులో పేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి వారి గుండెల్లో చిరస్మరణీయుడుగా మహానేత వైఎస్సార్ నిలిచిపోయారని సర్పంచ్ బూరబత్తులు రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్ అన్నారు. యనమదుర్రులో వైఎస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది వృద్ధులు, వితంతువులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్, అర్హులందరికీ పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను పేదల కోసం రూపొందించి అమలు చేసిన ఘనత రాజన్నకే దక్కిందన్నారు. తండ్రి బాటలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు బద్ధా శాంతారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. పెదగరువులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో 300 మందికి అన్నదానం చేశారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుచ్చకాయల యాకోబు, కార్చెర్ల మోహనరావు, బంధులు పాల్గొన్నారు. అలాగే వెంప పెదపేటలో 100 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈదా కమలాకర్, మందా యేసేబు రాజు, నేతల జోషఫ్, వర్ధనపు రాజారావు, మందా కిషోర్, పోలుకుండా శేఖర్ పాల్గొన్నారు.


ఆకివీడులో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమావతి, నాయకులు


చినకాపవరంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు తదితరులు


మోగల్లులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


కాళ్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


ఉండిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పోషకాహారంపై అవగాహన అవసరం


పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వీరవాసరం: పోషకాహార మాసోత్సవాలలో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయకుదురురు, కొణితివాడ గ్రామాలలో సోమవారం పోషకాహార ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ టీకేవీ లక్ష్మీకాంతం మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలను వివరించారు. పోషక విలువలు నష్టపోకుండా ఎలా వండుకోవాలో తెలియజేశారు. మహిళలు రక్తహీనత, నివారణ చర్యలను సూపర్ వైజర్ సరోజినీ వివరించారు. పెరటి తోటలు పెంచుకోవాలని సర్పంచ్ భారతి తెలియజేశారు. పోషక విలువలు కల్గిన తక్కువ ఖర్చులో దొరికే ఆహార పదార్థాలు గురించి ఏఎన్ఎం కనకదుర్గ, సత్యవతి వివరించారు. మంచి పౌష్టికాహారంతో పాటు శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని ప్రభాకర్ తెలియజేశారు. గెద్దం భాస్కరరావు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కాగితాల్లోనే పరిష్కారం.. తొలగని అడ్డుకట్ట


పంటకాలువ, మురుగుకాలువకు మధ్య వేసిన అడ్డుకట్టను చూపిస్తున్న రైతు

కాళ్ల: పంట కాలువలోని ముంపు నీరు మురుగు కాలువలోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేశారనే సమస్యపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తే సమస్యను పరిష్కరించకుండానే పరిష్కారమైనట్లు అధికారులు చూపిస్తున్నారని పెదఅమిరం గ్రామ రైతు సిరిబత్తిన బాలాజీ ఆరోపించారు. సోమవారం సమస్య ఉన్న ప్రాంతంలో రైతు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో పంటకాలువలో నీరు పుంతకోడు మురుగుకాలువలోకి వెళ్లకుండా కొందరు రైతులు అడ్డుకట్ట వేశారని, దీనిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ రికార్డులు పరిశీలించి అడ్డుకట్టను తొలగించినట్లు చెప్పారు. అయితే కొంతమంది రైతులు మళ్లీ అడ్డుకట్ట వేశారని, దీనిపై జూలై 29న గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఈ సమస్యను పంచాయతీకి ఆగస్టు 1వ తేదీన బదిలీ చేశారన్నారు. అయితే గత నెల 24న సమస్య పరిష్కారం కాకుండానే పరిష్కారం అయినట్లు తన ఫోన్‌కు మెసేజ్ వచ్చినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులను అడిగితే సమాధానం లేదని వాపోయారు. భారీ వర్షాలకు పంటకాలువలో ఉన్న ముంపు నీరు కిందకి లాగకపోవడంతో తమ వరి పొలాలు నీట మునిగాయన్నారు. ఈ సమస్యను మళ్లీ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.

వరి చేలలో నీరు తొలగించుకోండి


కాళ్లలో రైతుల సమస్యలను తెలుసుకుంటున్న జేడీఏ వెంకటేశ్వరరావు

కాళ్ల: వర్షాల కారణంగా ముంపునకు గురైన వరి చేలల్లో నీటిని బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్‌ను చల్లుకోవాలని జేడీఏ జెడ్.వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు. కాళ్ల, కాళ్లకూరు గ్రామాల్లో భారీ వర్షాలకు మునిగిన వరిచేలను ఎన్నార్పీ అగ్రహారం కేవీకే శాస్త్రవేత్తలు, జేడీఏ సోమవారం పరిశీలించారు. జేడీఏ మాట్లాడుతూ రైతులు చేలల్లో ఉన్న వర్షం నీటిని డీజల్ ఇంజిన్ల ద్వారా తోడుకోవడానికి ప్రభుత్వం ద్వారా డీజిల్ కూపన్లు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేశారని, రైతులు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించి డీజిల్ కూపన్లు పొందాలని తెలిపారు. కేవీకే కో–ఆర్డినేటర్ ఎస్.మల్లికార్జునరావు, సీనియర్ సైంటిస్ట్ వై.సునీత, బి.రజిత, ఆకివీడు ఏడీ శ్రీనివాస్, ఏవో సి.జయవాసుకి పాల్గొన్నారు.

తెగుళ్ల నివారించుకోండి

ఆకివీడు: భారీ వర్షాలకు మునిగిన వరి చేలను రక్షించుకునే ప్రయత్నాల్ని ముమ్మరం చేయాలని జేడీఏ జెడ్.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కుప్పనపూడి, అజ్జమూరు గ్రామాల్లో మునిగిన వరిచేలను సోమవారం జేడీ పరిశీలించారు. రైతులతో జేడీ మాట్లాడుతూ ముంపునీరు బయటకు పొచ్చుకువెళ్లిన తరువాత వరిని రక్షించుకునేందుకు తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ ప్రియాంక, రైతులు నంద్యాల చల్లారావు, గోపన్న, యర్రంశెట్టి నారాయణ, వీఏఏ సంతోషి పాల్గొన్నారు.

ఎస్క్రో అకౌంట్స్ ద్వారా జీతాలు చెల్లించాలి

భీమవరం: విద్యుత్ మీటర్ రీడర్స్ వేతనాలు చెల్లించడానికి ఎస్క్రో అకౌంట్స్ ఓపెన్ చేసే వరకు విద్యుత్ మీటర్ రీడర్స్ విధులను బహిష్కరిస్తారని విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు. సోమవారం విద్యుత్‌శాఖ భీమవరం ఏడీఈకి వినతిపత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు పెనుమాక జాకబ్, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు 60 ఎకరాలు సేకరిస్తాం


భీమవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం: కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తామంటూ ఇచ్చిన జీవోను రద్దు చేయిస్తామని ఎమ్మెల్యే పి.రామాంజనేయులు చెప్పారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా కలెక్టరేట్ ఏర్పాటు కోసం 60 ఎకరాల భూమిని సేకరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ ఒకేచోట ఉండేలా ఏర్పాటు చేస్తామన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రిలోని మూడో అంతస్తులో నూతనంగా డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తామని, నెల రోజుల్లోనే సేవలు ఉచితంగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. భీమవరం, వీరవాసరం మండలాల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని, ప్రతి ఇంటికీ తాగునీరును అందిస్తామని, అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే విద్యుత్ లోఓల్టేజీ సమస్య లేకుండా కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వేయిస్తామన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని చెప్పారు.

విజయవాడకు మందుల కిట్‌ల తరలింపు


మందుల కిట్‌లను పంపిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులు అనారోగ్యం బారినపడకుండా అవసరమైన 2,300 కిట్‌ల మందులను ఆదివారం రాత్రి భీమవరం నుంచి పంపించి ఔదార్యం చాటారు. జ్వరం, ఎల్జరీ, దగ్గు, పిల్లలకు, పెద్దలకు పారాసిటమాల్ సిరప్‌లు తదితర రకాల మందులు ఈ కిట్‌లలో ఉన్నాయని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మందుల షాపులు తెరిచే అవకాశం ఉండదని, దీంతో మందుల కొరత వచ్చే అవకాశం ఉందని భావించి తమ వంతు సాయంగా మందుల కిట్‌లు పంపించామని తెలిపారు.